# ఎన్నికల నిధులు..గోవిందా గోవిందా..!!

- నాటి రెవెన్యూ అధికారుల చేతివాటం
- అన్నం పెట్టిన వారికే కన్నం పెట్టిన వైనం
- రూ.లక్షల్లో గోల్‌మాల్
- లబోదిబోమంటున్న బాధితులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ఖర్చులకు అందివచ్చిన నిధులు రెవిన్యూ అధికారులు గోవిందా మనిపించారా .. అందిన కాటికి వారు దోచుకెళ్లారా.. ఎన్నికలు ముగిసి తొమ్మినెలలు.. పాలన మారి ఎనిమిది నెలలు గడుస్తున్నా నాటి ఎన్నికల నిర్వహణ బాధితులు రావాల్సిన బకాయిల కోసం నేటికీ రెవిన్యూ

మిగతా 2లో



ఎన్నికల డిటి కార్యాలయం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 15 ఫిబ్రవరి 2025
పేజీలు 8

## బర్డ్ ఫ్లూ పై ఆందోళన వద్దు..

- బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్


రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించిన విషయం తెలిసిన వెంటనే మంత్రి టి.జి భరత్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

మిగతా 2లో

# బర్డ్ ఫ్లూ..భయం..!

- మూతబడిన చికెన్ దుకాణాలు
- బర్డ్ ఫ్లూ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
- రెడ్‌జోన్ ఏరియాలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమిటీ పర్యవేక్షణ


మూతబడిన చికెన్ దుకాణాలు,ఎన్ఆర్ పేటలో పర్యటిస్తున్న అధికారులు

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ వ్యాధి కారణంగా నగర ప్రజల్లో తీవ్ర భయం పుట్టుకొచ్చింది. చికెన్ అమ్మకాల దుకాణాలు కూడా మూత బడ్డాయి. ఈ నెల 12వ తేదీన ఎన్ఆర్ పేటకు చెందిన బెస్త రాజుకు 25బాతులు ఉండగా అందులో 15బాతులు చనిపోగా బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందన్న అనుమానంతో ఆయన జిల్లా బహుళార్ధక పశు వైద్యశాలలోని ల్యాబ్‌కు తీసుకెళ్లాడు. ల్యాబ్ అధికారులు వ్యాధి నిర్ధారణ కోసం బోపాల్ లో ఉన్న ల్యాబ్‌కు పంపించగా అందులో ఒక బాతుకు బర్డ్ ఫ్లూ వైరస్ ఉందన్న నిర్ధారణ అయ్యింది. వెంటనే ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి బాబు జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌కు తెలిపారు. ఆయన వెంటనే జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా దృష్టికితీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి అత్యవసర సమావేశం నిర్వహించి పశు వైద్యాధికారులతో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఎన్ఆర్ పేటను రెడ్ జోన్ ఏరియాలో పశు సంవర్ధక శాఖ అధికారితో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

మిగతా 2లో


నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ భాషా

## దామోదరం సంజీవయ్యకు
# ఘన నివాళి

- ఘనంగా 104వ జయంతి వేడుకలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా కలక్టర్ రంజిత్‌బాష తదితరులు నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని మూడు రోడ్ల కూడలిలోఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి

మిగతా 2లో

## డిసిసి పదవి నుండి
# మురళీ తొలగింపు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో కొన్నిరోజులుగా ఆదిపత్య పోరు కొనసాగుతుండడంతో దానికి శుక్రవారం తెరపడి డిసిసి అధ్యక్షుడు మురళీని తొలగించినట్లు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మాజీ డిసిసిఅధ్యక్షులు బాబురావు,నగర అధ్యక్షులు జిలానీలు ఈ విషయమై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత మనుషులతో డిసిసి అధ్యక్షుడు సొసైటీని ఏర్పాటు చేసుకోవడం పార్టీ వ్యతిరేకమైన చర్యగా ఉందని గ్రహించిన సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు పిసిసి అధ్యక్షురాలికి ఇచ్చిన నివేదిక ప్రకారం డిసిసి అధ్యక్ష పదవి నుంచి మురళీని తొలగించడం జరిగిందన్నారు. తదుపరి డిసిసి అధ్యక్ష పదవి ఎవరికి వచ్చినా తాము పార్టీ కోసం పని

మిగతా 2లో

## పేద దళిత వర్గాల అభ్యున్నతికి
# కృషి చేసిన వ్యక్తి దామోదరం సంజీవయ్య

- ఘనంగా దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104 జయంతి పురస్కరించుకుని కలెక్టర్ రాజకుమారితో పాటుజాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో

మిగతా 2లో


చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజకుమారి, కార్యాలయ సిబ్బంది

సూర్య



# బర్డ్ ఫ్లూ..భయం..!

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తూరు గోదావరి,పశ్చిమ గోదావరి,ఏలూరు,ఎన్‌టిఆర్ జిల్లాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి వేలాది కోళ్లు చనిపోయాయన్నారు. కర్నూలు నగరంలో కూడా గురువారం బర్డ్ ఫ్లూ వైరస్ కేసు ఒకటి నమోదైందన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధి మనుషులకు సోకదని ఇప్పటివరకు మనుషులకు సోకిన ఘటనలే చోటు చేసుకోలేదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రకటించినట్లు తెలిపారు. పక్షుల నుంచి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశం అత్యంత అరుదుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వ్యాధి బారిన పడిన పక్షులకు దగ్గరగా ఉండే మనుషులకు మాత్రమే వ్యాధి సోకే అవకాశం ఉందని ఈ వ్యాధి మనుషుల నుంచి మనుషులకు సోకిన సందర్భాలు లేవన్నారు. ఈ వ్యాధి సోకితే జ్వరం,దగ్గు,గొంతు మంట,ఒళ్లు నొప్పులు వంటి సమస్యలు వస్తాయన్నారు. వ్యాధి రక్షణ కోసం పౌల్ట్రీ ఉత్పత్తులను బాగా ఉడికించిన తర్వాతనే ఆహారంగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యాధి బారిన పడిన కోళ్లు, జంతువులకు దూరంగా ఉండాలని ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క వ్యక్తికి కూడా వ్యాధి సోకిన దాఖలాలు లేవన్నారు. కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాధి సోకిన ప్రాంతానికి కిలోమీటర్ పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించి అక్కడి నుండి రాకపోకలను,చికెన్ దుకాణాలను,దానా రవాణాను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే 1 నుండి 9కి.మీల పరిధి వరకు ముందస్తు చర్యల్లో భాగంగా జాగ్రత్తలు చేపట్టాలని పశు సంవర్థక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ అధికారులు డాక్టర్ రవిబాబు,డాక్టర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై ఆందోళన వద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. బర్డ్ ఫ్లూతో చనిపోయిన వాటిని సక్రమంగా పూడ్చిపెట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని మంత్రి చెప్పారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. ఇక ప్రజలు సైతం బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## పేద దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి దామోదర సంజీవయ్య

(మొదటి పేజీ తరువాయి)

రామునాయక్, దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్‌బాబు, కాసన్న, రమేష్‌నాయక్, బాలనాగన్న తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆ రోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్టపరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గురించి అనేక విషయాలు వెల్లడించారు. జాయింట్ కలె క్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తరువాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాళ్లను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారన్నారు.

## డిసిసి పదవి నుండి మురళీ తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని వారన్నారు. త్వరలోనే కొత్త అధ్యక్షులను నియమిస్తారని అంతవరకు జిలానినే పార్టీ కార్యక్రమాల్లో కొనసాగుతారని మాజీ డిసిసి అధ్యక్షులు బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజాహుస్సేన్,అనంతరత్నం, లాజరస్,ఖాద్రీ భాషా తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తా ..!

**– మాజీ డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ**



మాజీ డిసిసి మురళీకృష్ణ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తనను జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించడం జరిగిందని అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తానని మాజీ డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా కొనసాగినప్పటి నుంచి అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలు తూ.చ తప్పకుండ నియోజకవర్గ సమన్వయ కర్తలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కార్యక్రమాలను ఎంతో విజయవంతంగా చేశానని తనకు ఇన్నిరోజులు సహకరించిన అధిష్టాన పెద్దలకు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లకు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల నిధులు .. గోవిందా గోవిందా..!!

(మొదటి పేజీ తరువాయి)



తహశీల్దారు కార్యాలయం నుండి వస్తున్న మెస్ భాధితుడు

కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.. అక్కడి అధికారులు చేతులు ఎత్తేయడంతో అంతా మోసపో యాం అని తెలుసు కున్నారు. నేటి వరకు అదిగో ఇదిగో బిల్లులు వస్తున్నాయి అని ఊరడిస్తున్నారే తప్ప ఎన్నికల నిర్వహణ అధికారులలు చేతికి చిల్లిగవ్వ ఇవ్వకపోగా అంతా ఇచ్చేసామంటూ బుకాయించడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.. నాడు అధికారులకు వెన్నంటి ఉంటూ సహకారం అందించిన వారికి రెవిన్యూ అధికారులు కారం పెట్టారు.. అన్న పెట్టిన హోటల్ యజమానికి పెద్ద కన్నం పెట్టి లక్షల రూపాయలు ముంచేశారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రెవిన్యూ అధికారిణి తనే అందేవేసిన చెయ్యిగా నిరూపించుకుంది.. అందుకు తోడుగా ఎన్నికల నిర్వహణకు బదిలీపై వచ్చి వెళ్లిన తాశీల్దారు ఆ ఎన్నికల నిర్వహణ అధికారికి ఊతం ఇవ్వడంతో నిధులన్నీ నొక్కేసి వెళ్లిపోయ్యారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్నవారికి ఏది కావాలన్న అందించిన వ్యాపారులు తమ బిల్లుల కోరకు ప్రదక్షణలు నిన్న మొన్నటి వరకు చేపట్టారు..రెండవ విడతగా వచ్చిన గ్రాంటును ప్రస్తుత తాశీల్దారు శేషపణి కొందరికి నిధులు అందించారు.ఇందులో ఎమ్మిగనూరు పట్టణంలో ప్రదాన మెస్ ఓనర్‌కు రావాల్సిన బకాయిలు అందించకుండా చేతులు ఎత్తేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏకంగా శ్రీ సాయి రాఘవేంద్ర మెస్ నుండి రోజు 20 వేల రూపాయల మేర భోజనాలు, అల్పాహారాలు అందించుకున్న రెవిన్యూ అధికారులు ఎన్నికల రోజు అంటే మే నెల 2024 13వ తేదిన ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఆ మెస్ నుండి దాదాపు 3800 మందికి భోజనాలు, 1200 మందికి అల్పాహారం తెప్పించుకున్నారు. నాటి రెవిన్యూ అధికారులు దాదాపు ముందుగా 25 రోజులకు గాను ఐదు లక్షల రూపాయలు, ఎన్నికల రోజు 2024 మే 13 వతేదిన ఒక్క రోజుకే 4 లక్షల రూపాయలకు పైగా భోజనాల బిల్లులు అందిచాల్సి ఉండగా కేవలం 2. 80 లక్షల రూపాయలు అందించి అంతా ఇచ్చేశామనడం శోచనీయంగా ఉంది. అధికూడా నేటి అధికారులకు అప్పటి ఎన్నికల నిర్వహణ అధికారులు చెప్పడంతో మెస్ యజమాని వేముల సాయినాథ్ తీవ్ర మనస్థాపానికి గురి అయ్యారు .

ఇలా సాయి రాఘవేంద్ర మెస్ యజమాన్యానికి లక్షల రూపాయలు ముంచేసి నాటి ఎన్నికల నిర్వహణ అధికారులు అన్నపెట్టిన చేతికి సున్న పెట్టారు అన్న పెద్దల సామెతను గుర్తు చేస్తున్నారు.. ఓ హోదాలో ఉన్న అధికారులు ఇలా హోటల్ యజయానిని ముంచేసి వెళ్తే రానున్న రోజుల్లో ఎవరి నమ్మాలో అర్ధం కాని పరిస్థితులు వ్యాపార వర్గాల్లో నెలకున్నాయి..

**నిధులను మంజూరు చేయిస్తాం అని నమ్మించి.. :** ఎన్నికల నిర్వహణ చేపట్టిన ఎన్నికల డిటి శ్రీదేవి మెస్ యజయాని సాయినాథ్ దగ్గర భోజనాలకు సంబందించిన బిల్లులు, ఓచర్లపై సంతకాలు సేకరించుకుని తుదకు అన్ని భోజనాలకు డబ్బు చెల్లించామని పేర్కొనడంతో హోటల్ యజమాని నిర్ఘాంతపోయ్యారు.. ఎన్నికల నిర్వహణ చేపట్టిన డిటి శ్రీదేవి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో లో నివాసం ఉంటున్నా మద్దికెర మండలంలో విధులు చేపడుతున్నారు. ఎన్నిసార్లు హోటల్ యజమాని అధికారిణి కలిసి బిల్లులు గురించి అడిగే ప్రయత్నాలు చేసినా ఏదోమాటలను చెప్పి తప్పించుకుంటున్నారని వాపోయ్యారు.. సాయినాథ్ అయితే జిల్లా ఎన్నికల అధికారులు, పై స్థాయి అధికారులు విచారించి తమకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు.

**వివరణ కోరేందుకు యత్నిస్తున్నా అందుబాటులోకి రాని అధికారులు :** 2024 ఎన్నికల్లో జరిగిన నిధుల గోల్ మాల్ భాగోతాన్ని తెలుసుకునేందుకు నాటి తాశీల్దారు శేషారెడ్డి ( ప్రస్తుతం అనంతపురం జిల్లా పుట్లూరు మండల తాశీల్దారు ) తో పాటు ఎన్నికల డిటి శ్రీదేవిని( ప్రస్తుతం పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండల డిప్యూటీ తాశీల్దారు) వివరణ కోరేందుకు చరవాణి ద్వారా నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి పలు సార్లు ప్రయత్నించినా సంబందిత అధికారులు అందుబాటులోకి రాలేకపోతున్నారు.



తహశీల్దారు శేషపణి

**మెస్ చార్జీలు ఇచ్చేశాం అంటున్న నాటి అధికారులు.. తహశీల్దారు శేషపణి :** 2024 ఎన్నికల నిర్వహణ చేపట్టిన గత అధికారులు తమకు మెస్ చార్జీలు అందించాలని పలుమార్లు మోరపెడుతున్నా పట్టించుకోవ దం లేదని శ్రీ సాయి రాఘవేంద్ర మెస్ యజమాని సాయినా థ్ ప్రస్తుత తాశీల్దారు శేషపణి కి మోర పెట్టుకుంటున్నా శుక్రవారం నాటికి ఎలాంటి పలితం కనిపించలేదు.. నాడు ఉన్న అధికారులు జిల్లా ఎన్నికల అధికారి ముందే మెస్ యజమానికి ఎలాంటి డబ్బు ఇవ్వల్సిన పనిలేదని అంతా ఇచ్చేశాం అని చెప్పడం జరి గిందన్నారు. వారు లెక్కలు తేలిస్తే కాని మెస్ యజయానికి సహకారం అందించలేమన్నారు.

# దామోదరం సంజీవయ్యకు ఘననివాళి

(మొదటి పేజీ తరువాయి)



నివాళులర్పిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్



నివాళులర్పిస్తున్న ఎంపి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్‌పోస్ట్ మాదురోడ్ల కూడలిలోని సంజీవయ్య విగ్రహం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్నూలు జిల్లాకు చెందిన సంజీవయ్య ముఖ్యమంత్రిగా నేతృత్వం వహించడం గర్వకారణమని అన్నారు. పెద్దపాడు గ్రామానికి చెందిన ఆయన అన్ని తరాలకూ ఆదర్శప్రాయుడని కొనియాడారు. నీతినిజాయితీలకు సంజీవయ్య పెట్టింది పేరని వారు పేర్కొన్నారు. పెద్దపాడు గ్రామంలో జన్మించి జిల్లాపై చెరగని ముద్ర వేశారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఉద్యోగులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సంజీవయ్యదేనని వారు కొనియాడారు. భూమి లేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంచిన నేతగా సంజీవయ్య నిలిచిపోయారని వారు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సంజీవయ్య హైదరాబాద్‌లో జెహెచ్‌ఎంసి, బిహెచ్‌ఇఎల్ కంపెనీలకు పునాదులు వేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల కొరకు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య అన్న కుమారుడు దామోదరం రామకృష్ణను సన్మానించారు.

**నివాళులర్పించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆధ్యాంతం స్ఫూర్తిదాయకం,ఆదర్శనీయమన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్య మంత్రిగా ఆయన సేవలందించారని కొనియాడా రు. చిన్నవయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత దామోదరంకే దక్కిందన్నారు.

## తాలూకా పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** తాలుక పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం నగర శివారులో ఉన్న తాలుక పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా రికార్డులను పరిశీలించి స్టాఫ్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకునారు. ఫెసిలిటీస్ ఎలా ఉన్నాయని బ్లూ కోట్స్ పనితీరుపై ఆరా తీశారు. ఎన్ని బీట్లు ఉన్నాయని కూడా సిఐ శ్రీధర్‌ను అడిగి తెలుసుకున్నారు. తమ స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు సమస్యాత్మకమైనవని వాటి వివరాలతో పాటు స్టేషన్‌కు ఎంత దూరంలో ఉన్నాయో కూడా తన వద్దకు తీసుకురావాలని సిఐని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు,సిబ్బంది,ఎస్‌బి కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి



విద్యార్థినీలకు పరీక్షప్యాడ్, పెన్నులు పంపిణీ చేస్తున్న ఐటిడిఎ పిఓ కెవి శివప్రసాద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలు సాధించి ఉజ్వల భవిషత్‌ను పొందవచ్చని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కెవి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బైర్లూటి గూడెం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఐటిడిఎ పిఓ సందర్శించి వసతులను పరిశీలించడంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేస్తు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, నోట్‌పుస్తకాలను 28 మంది విద్యార్థినీలకు అందజేశారు. ఈ సందర్భంగా పిఓ కెవి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యఅనేది కేవలం ధనికులకే కాదని, పేద, మధ్య తరగతి, అడవి బిడ్డలతో పాటు అన్ని వర్గాలకు కూడా నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. వీటి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వసతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు అధైర్యపడకుండా లోచనతో చదవాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష అంటేనే విద్యార్థులు భయాందోళన చెందకుండా ఇచ్చిన ప్రశ్నాపత్రాన్ని చదివి వచ్చిన వాటికి సమాధానం రాయాలంటూ పలు సూచనలు చేశారు. కష్టం అనుకోకుండా ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటు నాణ్యమైన విద్యతో పాటు వసతి, పౌష్టికాహారం గురుకుల పాఠశాలల్లో అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యా యులు కూడా 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది షేక్ ఖాజ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



గాజులపల్లి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు కంటి అద్దాలను అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధి లోని గాజులపల్లి, తిమ్మాపురం పాఠశాలల్లో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు. శుక్రవారం గాజులపల్లి గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు రవినాథ్‌రావు, శశికళ, మహేశ్వరరెడ్డిలు పాల్గొని కంటి అద్దాలను పంపిణీ చేశారు. తిమ్మాపురం కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపల్ హర్షిత, ఎంపీహెచ్‌ఈవో హుస్సేన్‌రెడ్డి, ఏఎన్ఎం భార్గవి, హేమలతలు పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. కంటి వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో 1,68,996 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 21,969 మంది విద్యార్థులకు కంటి సమస్యలు, ముఖ్యంగా 3,961 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు దృష్టిలోపం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

# నీతి నియమాలకు నిదర్శనం దామోదరం సంజీవయ్య



సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్‌పి ఉద్యోగులు

**కర్నూలు ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** రాజకీయాలో నీతి నియమాలకు నిలువెత్తు నిదర్శనం దార్శనీకుడు దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకుని జడ్‌పి మినీ మీటింగ్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కార్మికులు,ఉద్యోగులకు చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ పెన్షన్, వృద్ధులకు పెన్షన్లు అందించిన ఘనత దామోదరం సంజీవయ్యదేనన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓలు జితేంద్ర,సరస్వతీ, జడ్‌పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్‌యు యూనివర్సిటీలో :-** రాయలసీమ యూనివర్సిటీలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌యు విసీ ఎన్‌టికె నాయక్ మాట్లాడుతూ తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అతి చిన్న వయసులోనే మంత్రిగా,ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా,ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎదిగారని తెలిపారు.

# శాంతిరామ్ ఈఈఈ విద్యార్థులకు ద్వితీయ బహుమతి



బహుమతి సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, విభాగాధిపతులు వీరేష్

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళా శాలలో జరిగిన జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ప్రవా హ-2కే25లో పేపర్ ప్రెజెం టేషన్ ఈవెంట్‌లో వైర్ లెస మానిటరింగ్ అండ్ అటోమేటిక్ సిలిండర్ బుకింగ్ సిస్టమ్ అనే అంశంపై ప్రసంగించి నంద్యాల శాంతిరామ్ ఈఈఈ విభాగం విద్యార్థులకు ద్వితీయ బహుమ తి అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వీ.సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన షేక్ మహమ్మద్‌వసీం, మోహన్ అనే విద్యార్థులు గురువారం ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ప్రవాహ-2కే25లో పేపర్ ప్రెజెంటేషన్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపి ద్వితీయ బహుమతిని సాధించారని అన్నారు. విద్యార్థులు ఇలాంటి సాంకేతిక విద్యా వికాసాల్లో, అన్ని రంగాలలోనూ చురుకుగా పాల్గొంటూ మరిన్న విజయాలతో విజయ పథంలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం బహుమతిని సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. విభాగాధిపతి డాక్టర్ ఎంవై వీరేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# బెల్లపు ఊట ధ్వంసం – కేసు నమోదు

### – మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారి కేంద్రాలపై దాడులు నిర్వహించి బట్టీలతో పాటు తయారికి సిద్దంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నాటుసారా బట్టీతో పాటు తయారికి సిద్దంగా ఉన్న 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు. అలాగే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై పట్టణంలోని పద్మావతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల మోజులో పడి బంగారు లాంటి భవిషత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు మత్తు, మాదకద్రవ్యాల వినియోగాన్ని ఫ్యాషన్, హుందాతనంగా భావిస్తు విచ్చల విడిగా వాడుతూ మత్తులో మునిగి తేలుతున్నారని అన్నారు. మత్తు , మాదక ద్రవ్యాలపై వాడకం వల్ల వచ్చే అనార్థాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగ ఉండాలని విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది , పద్మావతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



న్యాయసలహాలు ఇస్తున్న అధికారి

**కర్నూలు ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా న్యాయ సేవ ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుప్రతి వారి సహకారంతో మార్కెట్ యార్డు కార్మికులకు,రైతులకు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్మికులకు షుగర్,బిపి తదితర వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. అనంతరం న్యాయ సలహాలు,సూచనలు చేశారు. హమాలీ కార్మికులకు డిప్యూటీ లేబర్ కమీషనర్ ఈశ్రమ కార్డులను అందచేశారు. ఈశ్రమ కార్డు వల్ల కేంద్రప్రభుత్వం అందించే సహాయాలను కార్మికులకు వివరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి ఆర్ జయలక్ష్మి,సిపిఎం నాయకురాలు పి నిర్మల,కిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్య మంత్రి అయ్యి చరిత్ర సృష్టించారన్నారు. సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచి కుల,మత, వర్గాలకు అతీతంగా ప్రతిఒక్కరికి ఆదర్శ ప్రాయుడుగా నిలిచారన్నారు. దామోదరం సంజీవయ్య జీవితాన్ని ప్రతిఒక్కరు స్ఫూర్తిదాయంగా తీసుకుని జీవితంలో ముందుకెళ్లాలన్నారు. మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్,ఆరోగ్యాధికారి విశ్వేశ్వరరెడ్డి,ఆర్ఓ జునేద్,గణాంకా.దికారి చుండి ప్రసాద్,సూపరింటెండెంట్లు రామకృష్ణ,కృష్ణలత,సిబ్బంది తదిత రులున్నారు.

# అందుబాటులో ఎరువులు... అవసరం మేరకు యూరియ – మండల వ్యవసాయాధికారి



రైతు సేవా కేంద్రం వద్ద రైతులు

**వెలుగోడు, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని రైతు సేవా కేంద్రం, కోఆపరేటీవ్ సోసైటీ వద్ద యూరియా పంపిణీని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ శుక్రవారం పర్యవేక్షిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ మండలంలో సా దారణ విస్తీరణం 9, 600 ఎకరాలకు మించి 10060 ఎకరాలు రైతులు సాగు చేశార ని, భీడు భూముల్లో సైతం వరి పంటను సాగు చేశారని ఆయన అన్నారు. మండలానికి కేటాయించిన ఎరువులు అవసరం మేరకే యూరియాను వాడాలని, అతిగా యూరియా వేసిన పంటకు చీడ పురుగులు, తెగుళ్ళు సోకి నష్టం కలుగుతుందని రైతులకు ఆయన పత్రికా ముఖంగా స్పష్టం చేశారు. ఇప్పటికీ మండలానికి 1280 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, 110 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి రానున్నదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా అందుబాటులో ఉంటుందని రైతులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగమణి, వెంకట శివుడు, సోసైటీ సీఈవో జంబులయ్య, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకు కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయండి

– జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్



విద్యాశాఖ అధికారులతో రివ్యూలో పాల్గొన్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాగా ఏర్పాటు అయిన సందర్భంగా నంద్యాలలో ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్స్‌ను, కేంద్రీయ విద్యాలయాలను, జేఎన్టీయు, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. శుక్రవారం స్థానిక కల్పనా సెంటర్‌లోని మంత్రి స్వగృహంలో పాఠశాలల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందని అవి వచ్చిన వెంటనే ఆ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. గోస్పాడు, నంద్యాల మండలాల్లో కూడా కొన్ని పాఠశాలల అభివృద్ధి పనులు చేయడానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని, అక్కడ ఉన్నటువంటి పెండింగ్ పనులను కూడా పూర్తి చేయడానికి ప్రతిపాదనలు విద్యాశాఖకి పంపించడం జరిగిందని, వాటికి అనుమతులు వచ్చిన వెంటనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే నంద్యాలలో ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్స్‌ను, కేంద్రీయ విద్యాలయాలను, జేఎన్టీయు, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తే ఆ ప్రతిపాదనను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్ళి జిల్లాకు మంజూరు అయ్యేలా చేస్తామని తెలిపారు. అనంతరం విద్యాశాఖలో నెలకొన్న సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ప్రేమంత్‌కుమార్, అస్మద్దీన్, బ్రహ్మం నాయక్, జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యాశాఖాధికారులు

# ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలి

– ఆర్టీసీ డిపోను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి

– రెగ్యులర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను నియమించాలి

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** పత్తికొండ ప్రాంతంలో ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని, మినీ ఆర్టీసి డిపోలో పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గోవర్ధన్ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద సబ్ కలెక్టర్ నవ్యకు బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెవిన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో ఆర్టీసి డిపో



మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యాశాఖాధికారులు

ఇంచార్జ్ డిపో మేనేజర్లతో అస్తవ్యస్తంగా తయారైందని రెగ్యులర్ డిపో మేనేజర్‌ను నియమించాలని వారు కోరారు. అసౌకర్యాల నడుమ ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వలన డిపో అభివృద్ధి చెందడం లేదన్నారు. పత్తికొండ నుండి విజయవాడ, శ్రీశైలం వంటి ప్రధాన ప్రాంతాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు. డిపోలో పాత బస్సులను తొలగించి కొత్త బస్సులను వేయాలని, ప్రస్తుతం నడుపుతున్న తిరుపతి, చెన్నై బస్సు సర్వీసు టైమింగ్‌ను గతంలో ఉన్న సమయానికి మార్చాలన్నారు. మహిళలు పూర్తిస్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆ సమయంలో బస్సులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శంకరయ్యచారి, బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ దండి మల్లికార్జున, మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు పూన మల్లికార్జున, తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మన్నస్వామి, కిసాన్ జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల, అసెంబ్లీ లీగల్‌సెల్ భాస్కర్, కిసాన్‌మోర్చా అసెంబ్లీ కన్వీనర్ సిసి రంగన్న, లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ నాగేష్, బిజెవైఎం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



దామోదరం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిటీ ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ ఛైర్మన్ నరసింహులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హంపయ్య మాట్లాడుతూ, నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన సంజీవయ్య నీతి, నిజాయితీకి మారు పేరని, అందుకే దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి పొందారని కొనియాడారు. రాష్ట్రంలో వేల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన పదవి కాలంలో విప్లవాత్మక పథకాలతో ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విఠోబరావు, వసంతకుమారి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్ళు ఏర్పాటుకు వేలం – రూ.20.96 లక్షల ఆదాయం

■ కొత్తూరు సుబ్బరాయునిలో టెంకాయల అంగడి, పూలు, గాజుల అంగళ్ళ వేలం

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం నిర్వహించిన వేలంల ద్వారా రూ. 20,96,500 రాబడి వచ్చినట్లు ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు. దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం ఒక సంవత్సర కాలంకు టెంకాయల అంగడి, పూలు, గాజులు, పటంల అంగళ్ళు ఏర్పాటు చేసుకొనుటకు నిర్వహించిన బహిరంగ వేలంలో టెంకాయల అంగడిని రూ. 15,50,000లకు రుద్రవరం మండలం నర్సాపురం నివాసి ఏ.సుబ్రహ్మణ్యం దక్కించు కున్నారు. పూల అంగడిని నందివర్గం నివాసి యు.సుధీర్ కుమార్ రూ. 4,77,000కు, గాజులు,ˊపటంల అంగడిని కొత్తూరు నివాసి జీ.సుదేశ్వరరెడ్డి రూ. 69,500



వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

లకు హెచ్చుపాట పాడి దక్కించు కున్నట్లు ఈవో తెలిపారు. ఈ వేలం ద్వారా గత సంవత్సరం కన్నా రూ. 1,37,500 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ వేలం ఆళ్ళగడ్డ గ్రూపు దేవస్థానం ఈవో నరసయ్య పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలటరి సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేలం పాటదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయికి ఏడు రోజుల జైలు శిక్ష

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన ఆకతాయికి ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బుక్కాపురం గ్రామానికి చెందిన ఈశ్వర్‌సింగ్ అనే వ్యక్తి ఈనెల 12వ తేదీన రాత్రి మద్యం సేవించి దారిలో వెళ్ళే వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండగా గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచగా జడ్జి ఏడు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని, నంద్యాల సబ్ జైల్‌కు తరలించడం జరిగిందని అన్నారు.



ఆకతాయిని సబ్ జైలుకు తరలిస్తున్న దృశ్యం

## ఉచిత కంటి అద్దాల పంపిణీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో ఏపి మోడల్ స్కూల్ నందు శుక్రవారం విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతికళ,జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి సంధ్యారెడ్డి,డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకలు పంపిణీ చేశారు. జిల్లాలో 1,26,412మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 3700మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా అంధత్వ నివారణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈరన్నరావు,36వ వార్డు నాయకులు తిరుమలేష్‌రెడ్డి,పాఠశాల కమిటీ అధ్యక్షులు మధునరసింహ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ మీట్‌లో జి పుల్లయ్య విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

**కల్లూరు,మేజర్ న్యూస్ :** సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఎమ్మిగనూరులో నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ మీట్‌ను గురువారం నిర్వహించారు. ఈ నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ పోటీలకు జి పుల్లయ్య కాలేజీ ఎంబీఏ విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటి పోటీల్లో ఉన్న అన్ని విభాగాల్లో బహుమతులను కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు,డీన్ జి శశికుమార్‌లు తెలిపారు. శుక్రవారం కాలేజ్ మేనేజ్‌మెంట్ వారు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. బిజినెస్ క్విజ్ విభాగంలో మొదటి,రెండవ బహుమతులు,హెచ్ఆర్ విభాగంలో రెండో బహుమతి,మార్కెట్ విభాగంలో మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## జవాన్లకు కొవ్వొత్తులతో ఘన నివాళులు



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** పుల్వామ బాంబ్ బ్లాస్ట్‌లో అమరులైన సిఆర్‌పిఎఫ్ జవాన్లకు ఆత్మ శాంతి కలగాలని శుక్రవారం సాయంత్రం మాజీ సైనికులు క్యాండిల్ లైట్స్ వెలిగించి కలెక్టరేట్ కార్యాలయం గాంధీ విగ్రహంవద్ద ఏఐసిఏపిఎఫ్అసోసియేట్ మెంబర్స్ ఘననివాళులర్పించారు.

## పశువైద్య కేంద్రాలను డిప్యూటీ డైరెక్టర్ సందర్శన

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలోని మంచాల, కల్లుదేవకుంట, మాధవరం గ్రామాల్లో ఉన్న పశువైద్య కేంద్రాలను పశువైద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటరమణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పశువైద్య కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధి సంభవించిందని, పక్క రాష్ట్రాల నుంచి వాటిని తీసుకురావడాన్ని అరికట్టాలన్నారు. అలాగే కోళ్ల ఫారాలకెళ్ళి తనిఖీలు చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏడి వెంకటసుబ్బయ్య, పశువైద్యాధికారి అశోక్ కుమార్, వైద్య సిబ్బంది లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న పశువైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్

# కర్నూలు మెడికల్ కళాశాలలో రెండు రోజుల సదస్సు

- నేటి నుండి ప్రారంభం
- దేశ,విదేశాల నుండి పాల్గొననున్న స్పెషలిస్టులు
- 700 మంది వైద్యులు పాల్గొనే అవకాశం




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు మెడికల్ కళాశాలలో నేటి నుండి సిఎంఇతో పాటు వార్షిక సమావేశాలు జరగనున్నాయి. మెడికల్ కళాశాల అల్యూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో శని, ఆది వారాల్లో జరగనున్న ఈ కార్యక్రమాలకు 800 మంది వైద్యులు హాజరు కానున్నారు. కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుకున్న పూర్వ వైద్య విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొననున్నారని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి.కుమారస్వామిరెడ్డి శుక్రవారం తెలిపారు. మొదటి రోజు కార్యక్రమానికి పూర్వ వైద్య విద్యార్థులు, సీనియర్ పార్లమెంటేరియన్ డాక్టర్ ఎంవి మైసూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ బివెల్ రవీంద్రారెడ్డి, రిటైర్డ్ డిజిపి డాక్టర్ టి.నాయక్ తదితరులు హాజరవుతారని ఆయన చెప్పారు. కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుకుని దేశ, విదేశాల్లో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులు ఈ సిఎంఇ, వార్షిక సమావేశానికి హాజరు అవుతున్నారని ఆయన చెప్పారు. వివిధ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లు ఇక్కడి వైద్య విద్యార్థులకు నూతన వైద్య విధానాలను తెలియజేస్తారని ఆయన చెప్పారు. కార్యక్రమానికి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపి మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఐ.రమేష్, సిటివిఎస్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు 25 వీల్‌చైర్లు కేటాయింపు

## – ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఆసుప్రతి సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుప్రతికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్,డిఆర్‌ఓలు సంయుక్తంగా 25వీల్‌చైర్లు కేటాయించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తక్షణమే ఇందులోని పది వీల్ చైర్లను క్యాజువాలిటీకి, న్యూడయాగ్నోస్టిక్ విభాగానికి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇతర విభాగాలకు ఎవరికైతే అవసరమైతే ఇండిపెండెంట్‌గా తెప్పించుకుని అందచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్‌ఎంఓ డా.బి వెంకటేశ్వరరావు,ఎమర్జెన్సీ విభాగపు హెచ్‌ఓడి డా.రామ్ శివనాయక్,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 50ఏళ్ల మహిళకు అరుదైన గుర్రపునాడా కిడ్నీ సమస్య..!

- విపరీతంగా వాచిపోయి,మెత్తబడిన ఒక మూత్రపిండం
- రెండు కిడ్నీలు కలిసిపోవడంతో సమస్య తీవ్రతరం
- అత్యాధునిక లాప్రోస్కోపిక్ సర్జరీతో తీసిన కర్నూలు కిమ్స్ వైద్యులు




మాట్లాడుతున్న డాక్టర్ మనోజ్ కుమార్

**కర్నూలు,మేజర్ న్యూస్ :** సాధారణంగా మనందరికి రెండు కిడ్నీలు వేర్వేరుగా ఉంటాయి. కానీ అత్యంత అరుదుగా కొందరికి మాత్రం గుర్రపునాడా ఆకారంలో ఉండి కింది భాగంలో ఆ రెండూ కలిసిపోయి ఉంటాయి. ప్రతి 400-600మందిలో ఒకరికి మాత్రమే ఇలా ఉంటుంది. లలాంటి కిడ్నీలు బాగా పనిచేసినంత వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ వాటిలో ఒకటి పాడైతేనే తీవ్ర సమస్య. అలాంటి అత్యంత అరుదైన కేసులో కర్నూలు కిమ్స్ ఆసుప్రతికి చెందిన యూరాలజీ విభాగాధిపతి,సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ వై మనోజ్‌కుమార్ సంక్లిష్టమైన శస్త్రచికిత్సను లాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసి బాధితురాలికి ఊరట కల్పించారు. అందుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. కర్నూలు నగరానికి చెందిన 50 ఏళ్ల లక్ష్మీదేవికి పుట్టుకతోనే కిడ్నీలు గుర్రపునాడా ఆకారంలో ఏర్పడ్డాయి. ఇంతకాలం వాటితో ఎలాంటి ఇబ్బంది రాలేదు. కానీ కొంతకాలంగా ఆమె త్రీవమైన కడుపునొప్పి,మధ్య మధ్యలో జ్వరంలాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. అప్పుడప్పుడు మూత్ర విసర్జన సమయంలో మంట కూడా పుడుతోంది. ఈ సమస్యతో ఆమె కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. తగిన వైద్య పరీక్షలు చేసి చూడగా ఆమెకు ఉన్న గుర్రపునాడా కిడ్నీలలో కుడివైపునది బాగా వాచిపోయి మెత్తబడిపోయి పాడైపోయింది. కిడ్నీ సైజు బాగా పెరిగిపోవడం దాంతో పాటు అది ఎడమవైపు దాంతో కలిసిపోవడం వల్ల శస్త్ర చికిత్స బాగా కష్టంగా మారింది. మామూలుగా వేర్వేరు కిడ్నీల్లా ఉంటే రక్త సరఫరాను నిలిపి వేసేందుకు క్లిప్ చేసి అప్పుడు తీసేస్తాం కానీ ఇలాంటి కేసుల్లో రక్త నాళాలు కూడా కలిసిపోయి ఉంటాయి. ఏవి ఎందులోకి వెళ్తున్నాయో తెలియదు అంతేకాక పాడైన కిడ్నీ తీసేటప్పుడు బాగున్న కిడ్నీకి గాయం కాకుండ చూసుకోవాలని వైద్యులు తెలిపారు. ఇలాంటి కేసులకు ఓపెన్ శస్త్ర చికిత్సలే కష్టం కానీ రోగి వయసు దృష్ట్యా లోపల ఉన్న పరిస్థితుల దృష్ట్యా లాప్రోస్కోపిక్ పద్ధతిలో చేయాలని నిర్ణయించామని అత్యంత జాగ్రత్తగా చూసి రక్తసరఫరా నిలిపివేశామన్నారు. అత్యాధునిక లాప్రోస్కోప్ పరికరాలతో పాడైన కిడ్నీని జాగ్రత్తగా తొలగించినట్లు డాక్టర్ వై మనోజ్ కుమార్ తెలిపారు. దీనికి దాదాపు రెండున్నర గంటలకుపైగా సమయం పట్టిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం రక్తస్రావం కూడా వీలైనంత తక్కువగా ఉండడంతో రోగి చాలా త్వరగా కోలుకున్నట్లు వివరించారు. అత్యాధునిక యురాలజీ సంరక్షణలో కర్నూలు కిమ్స్ ఆసుపత్రి ఎప్పటికప్పుడు సరికొత్త ప్రమాణాలను సృష్టిస్తోందని డాక్టర్ మనోజ్‌కుమార్ తెలియజేశారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** దళిత జన బాంధవుడు దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలోని సంజీవయ్య కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నలుగు ప్రధానమంత్రుల క్యాబినెట్‌లో మంత్రిగాను,రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు అలంకరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సెల్ చైర్మన్ ఎన్‌సి బజారన్న,మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్,ఓబిసి సెల్ చైర్మన్ డివి సాంబశివుడు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రమీళ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా తెచ్చిన తంటా..

- మాటకు మాట పెరిగి ఘర్షణకు దారితీసిన వైనం
- పురుగుల మందు తాగి.. ఆత్మహత్యాయత్నం



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నదే వలాపురం గ్రామంలో యూరియా కోసం మాట మాట పెరిగి ఘర్షణ కు దిగి మరోవైపు పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ చిన్న పుల్లయ్య అనే వ్యక్తి సెల్ఫీ వీడియో సోషల్ మీడియా ద్వారా బయటకు వచ్చింది. ఎస్ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు గురువారం చిన్నదేలాపురంలోని ఆర్‌ఎస్ కె నందు చిన్న పుల్లయ్య అనే వ్యక్తి తనకు 50 బస్తాలు యూరియా ఇవ్వాలని అక్కడున్న అధికారులను అడగగా అదే గ్రామానికి చెందిన శివయ్య తో పాటు మరికొందరు ఒక రైతుకు 50 బస్తాలు ఎలా ఇస్తారని మాట మాటకు పెరగడంతో ఘర్షణ వాతావరణం జరిగిందన్నారు. గురువారం రాత్రి 10 గంటలకు చిన్న పుల్లయ్య తో పాటు మరికొందరు శివయ్య ఇంటిపైన వెళ్లి దాడి చేశారని బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం చిన్నపుల్లయ్య పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఇంతలో తనకు స్థానికంగా ఉండే టిడిపి నాయకులు వేధిస్తున్నారని చిన్న పుల్లయ్య ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో పురుగుల మందు తాగి ఆత్మాహత్య యత్నం చేసుకుంటున్నట్లు పురుగుల మందు సేవిస్తూ సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేడం విశేషం.అక్కడ ఉన్న స్థానికులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోని వెళ్లి చికిత్స అందిచారు.శుక్రవారం మధ్యాహ్నం మెరుగైన వైద్య సేవలు కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ప్రస్తుతం చిన్న పుల్లయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అక్కడి వైద్యులు తెలిపారు.

# నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయం

## – టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్
## – నంద్యాలలో జాబ్‌మేళా




మాట్లాడుతున్న ఎన్ఎండీ ఫయాజ్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ అన్నారు. శుక్రవారం నంద్యాలలోని బొమ్మలసత్రం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ శశికళ అధ్యక్షతన నిర్వహించిన జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం, చుట్టు పక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని 104 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. అందులో 52 మంది ఉద్యోగ అర్హత సాధించారన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదేళ్ళల్లో ఇవ్వాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సహకారంతో నేను హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీలు కూడా నంద్యాలకు తీసుకొని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మారుతీ ప్రసాద్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్‌వలి, అయ్యలూరు త్రిలింగేశ్వరరెడ్డి, షేక్ మున్న, ఎస్ఈఈడీఏపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేటి రేడియోలో కిసాన్ వాణి దినోత్సవం

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** ఈ నెల 15వ తేదీన కిసాన్ వాణి ప్రసారాలు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న రేడియో కిసాన్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఆకాశవాణి కర్నూలు కేంద్రం కార్యక్రమ సహాయ సంచాలకులు దేవరబొట్ల మురళీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు ఆకాశవాణి రేడియో కేంద్రం ఆవరణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. కావున జిల్లాలోని రైతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.

# పాములపాడులో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

**దుకాణ యజమానులు అందరూ సహకరించాలి..తహసిల్దార్ ఎంపీడీవో**




**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాల నుండి పాములపాడు లో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ సమస్యకు అధికారులు శుక్రవారం పోలీస్ ఫోర్స్ తో తహ సిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, లు మండల కేంద్రంలో శుక్రవారం బస్టాండ్ సెంటర్లో రహదారుల కు ఇరువైపులా ఉన్న రేకులు సిమెంట్ బెడ్లు జెసిబి తో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల క్రితమే దుకాణదారులకు నోటీసులు జారీ చేశామన్నారు ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని వాహనాల రద్దీ ప్రయాణి కుల రద్దీ కూడా పెరిగిందని పలుమార్లు ప్రజల నుంచి జిల్లా అధి కారులకు ఎమ్మార్వో ఎంపీడీవో లకు వినతి పత్రాలు అందించారని అందువల్లనే తొలగింపు చేయాల్సి వచ్చిందని వారు తెలిపారు . ప్రజలు దుకాణదారులుఅందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈఓఆర్ డి రంగనా యక్, పంచాయతీ కార్యదర్శి నాగ శేషులు, వీఆర్వోలు శివన్న, మూర్తుజాఆలి పోలీస్ సిబ్బంది కాజా, టవేశ్వరుడు, సర్వేర్ పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత అణిముత్యం దామోదరం సంజీవయ్య

**పెన్షన్లు ప్రవేశ పెట్టిన మహనీయుడు దామోదరం సంజీవయ్య**

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** దళిత ఆణి ముత్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య అని జాతీయ మాల సంఘాల ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ,మాల మహానాడు రాష్ట్రఉపాధ్యక్షుడు జయరాముడు ,విశ్రాంత అగ్రికల్చర్ అధికారి అశోకరత్నం ,నందికొట్కూరు మాల మహానాడు సీనియర్ నాయకులు డాక్టర్ రాజులు అన్నారు. నందికొట్కూరు పట్టణం లో పారడైజె పంక్షన్ హాల్ లో దివంగత దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అంబెద్కర్



కూడలి నుండి పంక్షల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశం లోనే మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గర్వించ దగ్గ విషయం అని కొనియాడారు. అయన రెండు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు గా,కేంద్రమంత్రిగాపదవులనుఅలంకరించారని అన్నారు. కర్నూల్ జిల్లా ఖ్యాతిని దేశం నలుమూల వ్యాపింపజేశారని ,కార్మికులు లకు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. పరిపాలనలో నిక్కచ్చిగా వ్యవరిచేవారని, పెన్షన్లు ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జేఏసీ నాయకులు షకిల్ అహ్మద్, సౌదీ చాంద్, సలాం ఖాన్ ,ఎనుముల రాజకుమార్ ,పాములపాడు అబ్రహం, వేల్పుల జ్యోతి, మాధవరం వనజమ్మ ,డాక్టర్ వనజ, కౌన్సిలర్ లాలూ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సంజామలలో ఎన్.డి.బి రోడ్డుకు భూమిపూజ చేసిన మంత్రి బి.సి

**– 12.58కోట్లతో ముదిగేడు, సంజామల రోడ్డు నిర్మాణం**



భూమి పూజ చేస్తున్న మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ముదిగేడు నుండి సంజామల వరకు 6కిలోమీటర్ల మేర 12.58కోట్ల నిధులతో 2వరుసల ఎన్.డి.బి రోడ్డు నిర్మాణానికి శుక్రవారంనాడు అధికారుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరిలో నాటి టీడీపీ హయాంలో 12.5కోట్లతో ముదిగేడు సంజామల రోడ్డును మంజూరు చేశామన్నారు. 6 తరువాత ఎన్నికలు రావడంతో కొత్త ప్రభుత్వంలో టెండర్లు పిలిచినప్పటికీ వైసీపీ ఎమ్మెల్యే నిర్వాకం వల్ల పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకురాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ రోడ్డు ఆగిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్లు పడుతున్న ఇబ్బందులను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన బిల్లులు చెల్లిస్తామని హామి ఇవ్వడంతో మళ్లీ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 3000 కిలోమీటర్లు ఎన్.డి.బి రోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు మెరుగైన రోడ్లు అందించాలన్న లక్ష్యంతో 1080కోట్లతో గుంతలు లేని రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వానికి అటు కేంద్ర సహకారం డిప్యూటీ సి.ఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఉపాధి హామి నిధుల కింద రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఒక బనగానపల్లెలోనే 50కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ , జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీరు అందించడం జరుగుతుందని త్వరలో ఇచ్చిన హామీలన్నీంటిని నెరవేరుస్తామని తెలిపారు.

# ఎస్.ఐ హనుమంత రెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు



ఎస్.ఐకి పూలమాల వేసి అభినందిస్తున్న టీడీపీ నాయకులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు పోలీసు స్టేషన్‌కు ఇటీవల నూతన ఎస్.ఐగా జి. హనుమంత రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని దొర్నిపాడుకు చెందిన పగడాల రమేష్‌బాబు, జెడ్‌పిహెచ్ పాఠశాల ఛైర్మెన్ నగిరి సుధాకర్, పగిడాల ప్రతాప్, భూపనపాటి శేఖర్, పగడాల రామకృష్ణయ్య, అస్లాం బాష, మంగలి నరసింహులు అలాగే బుర్రారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ గుండ్రాతి బాల సుబ్బయ్యలు ఎస్.ఐ హనుమంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ హనుమంత రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఎక్కడా గొడవలు, ఘర్షణ వాతావరణాలకు తావివ్వకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంగా జీవించేందుకు తమవంతు కృషి చేస్తామని అందుకు ఆయా గ్రామాలలోని టీడీపీ నాయకులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. తనను కలిసిన టీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.ఐ జి. హనుమంత రెడ్డి, బుర్రారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ గుండ్రాతి బాలసుబ్బయ్య, పగడాల రమేష్‌బాబు, జెడ్‌పిహెచ్ పాఠశాల ఛైర్మెన్ నగిరి సుధాకర్, పగిడాల ప్రతాప్, భూపన పాటి శేఖర్, పగడాల రామకృష్ణయ్య, అస్లాం బాష, మంగలి నరసింహులు పాల్గొన్నారు.

# పెంచిన జీతం అందజేసిన మంత్రి బి.సి

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె గ్రామ పంచాయితీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెరిగిన వేతనాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. గతంలో పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలన్న అంశం మంత్రి బి.సి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన వారు కార్మికుల వేతనాలు పెంచాలని జిల్లా పంచాయితీ అధికారికి సూచించడం జరిగింది. మంత్రి సూచన మేరకు 92 పారిశుధ్య కార్మికులకు 1000 రూపాయలు చొప్పున వేతనాలను పెంచడం జరిగింది. వాటిని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. గ్రామ పంచాయితీ ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆళ్లగడ్డ క్రీడాకారుడు



అభినందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ విశ్వశాంతి ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 18వ తేదీ నుండి 21 వా తేదీ వరకుహైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే సబ్- జూనియర్ హ్యాండ్‌బాల్, పోటీలకు ఆళ్లగడ్డ విశ్వశాంతి స్కూల్ విద్యార్థి నాగ ఉత్తేజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నాగ ఉత్తేజ్ ను విశ్వశాంతి స్కూల్ నిర్వాహకులు శ్రీనాథ్‌రెడ్డి, హెడ్ మిస్సెస్ వరలక్ష్మి గారు అభినందించారు. శ్రీనాథ్ రెడ్డిమాట్లాడుతూ మా విశ్వశాంతి స్కూల్లో గతంలో కూడా ఫుట్బాల్, క్రికెట్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్,యోగ,, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని , క్రీడలను ప్రోత్సహించడంలో మేము క్రీడాకారులకు, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. క్రీడాకారుల శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయుడు విక్రమ్ , కోచ్ డిపి సుబ్బారాయుడులను అభినందిస్తున్నాను అన్నారు.

# మాలల మహా సింహ గర్జనను జయప్రదం చేయండి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీ ఆదివారం జరిగే మాలల మహా సింహ గర్జనకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మధుబాబు, తాలూకా పట్టణ అధ్యక్షులు సత్యలు పేర్కొన్నారు. శుక్రవారం వారు సింహ గర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ జరిగే కార్యక్రమానికి వేలాది మంది మాలల



మాట్లాడుతున్న నాయకులు

ఉద్యోగులు, విద్యార్థులు, నాయకులు, 4 జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయవాది పివిఎన్ మూర్తి, జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్, జేఏసీ మాలల ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అశోక్ బాబు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు 448 దరఖాస్తులు..ఎంపీడీవో చంద్రశేఖర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** బిసి కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన వర్గాలకు అందించే రుణాలకు 448 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శుక్రవారం ప్రకటనలో తెలిపారు త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేసే కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు.

# ప్రతి ఎకరాకు నీరు అందించడమే బీజేపీ లక్ష్యం

**– పోలవరానికి కేంద్రం భారీగా నిధులు – ప్రపంచ దేశాల సమస్యలను పరిష్కరిస్తున్న ప్రధాని మోదీ**
**– నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు**



అభిరుచి మధును సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే బీజేపీ లక్ష్యమని నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం భారీగా నిధులు అందిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాల సమస్యలను ప్రధాని మోదీ పరిష్కరిస్తున్నారని అన్నారు. బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు నియోజకవర్గంలోని మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అభిరుచి మధుకు ఘనస్వాగతం పలికారు. స్థానిక సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో వైసీపీకి చెందిన 200 మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. అభిరుచి మధు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్యం చూపారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పోలవరం పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీగా నిధులు అందించి తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. విశాఖ రైల్వే జోన్ కావడంతో వ్యాపార పరంగా ఆర్థికంగా, అభివృద్ధి పరంగా ఎందరికో మేలు జరుగుతుందని అన్నారు. దేశంలో 19 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని అన్నారు. ప్రధాని మోదీపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కొట్టి పారేశారు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయా అధినేతలు ప్రధాని మోదీ సలహాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. భారత సరిహద్దులో సైన్యంలా బీజేపీకి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేస్తున్నారని అన్నారు. అనంతరం స్థానిక నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ యాదవ్, కశెట్టి చంద్రశేఖర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, రమేష్‌బాబు, యాదగిరి, రామసుబ్బయ్య, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో దోమల నివారణకు దోమల పొగను ఫాగింగ్ చేయడం జరిగింది. జాతర సమీక్షాసమావేశంలో దోమల నివారణకు దోమల పొగను ఫాగింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో దోమల మందును ఫాగింగ్ చేయడం జరిగింది. సర్పంచ్ అయ్యమ్మ, పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం గ్రామ పురవీధులుగుండా దోమల పొగను ఫాగింగ్ చేశారు. ఈ దోమల పొగను రెండురోజులపాటు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమలో రాజేష్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# అహోబిలేశుని సన్నిధిలో ఇరిగెల



దర్శనానికి వెళ్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం తన మిత్రులతో కలిసి అహోబిలం నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఎగువ, దిగువ క్షేత్రాలలో కొలువైన జ్వాలా నరసింహమూర్తి ప్రహల్లాద వరదరాయలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి సత్కరించారు. ఆయనతోపాటు చెన్నైకి చెందిన హైకోర్టు న్యాయవాది పారిశ్రామికవేత్త నరసింహ శర్మ, వరంగల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, భద్రాచలానికి చెందిన సీడ్ కంపెనీ నిర్వాహకులు రాజు, జన సైనికులు మిద్దె రాం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరకలచెరువులో రీ సర్వే పనులను పరిశీలించిన జేసీ



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎరకలచెరువు గ్రామంలో రీ సర్వే పనులను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్.నవ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లు, పకడ్బందీగా రీ సర్వే పనులను నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్,కృష్ణగిరి తహశీల్దార్ డి.చంద్రశేఖర్,డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్‌రాజు,ఇంకా పలువురు వీఆర్ఓలు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళితజాతికే గౌరవం తెచ్చిన మహనీయుడు దామోదరం సంజీవయ్య

**-మండలంలో దామోదరం సంజీవయ్య 104 వ జయంతి నివాళులు**



**సి.బెళగల్ ,మేజర్ న్యూస్ :** మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయం లో దామోదర సంజీవయ్య 104వ జయంతి నివాళులు అర్పించారు. ముందుగా దామోదర సజీవయ్య చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఓ. శ్రీనివాసులు మాట్లాడుతూ 1921ఫిబ్రవరి 14న కర్నూల్ జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఒక్క దళిత కుటుంబంలో మునేయ్య సుంకులమ్మ దంపతులకు ఐదో సంతానంగా జన్మించాడు. పెద్దపాడు లో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూల్ అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ స్కూల్, మున్సిపాలిటీ స్కూల్‌లో పదవ తరగతి లో జిల్లాలో ప్రథమ పౌరుడిగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇలా ఉన్నత చదువులు చదివి అనంతరం రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా ఎన్ని పదవులకు అవరోధించి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ దళిత ముఖ్యమంత్రి ఆపదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దామోదర సంజీవయ్య అని కొనియాడారు. నేడు అయన సేవలను జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ. శ్రీనివాసులు, ఉపాధి హామీ ఏపీఓ.రామన్న, సినియర్‌అసిస్టెంట్‌జయప్రకాశ్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

**చాగలమర్రి , మేజర్ న్యూస్:** మండలంలోని మద్దూరు ఉన్న పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను వైద్యులు ఇమ్రాన్,కంటి వైద్య నిపుణులు రమేష్, టిడిపి నాయ కులు చిన్న ఓబన్నలు శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అంధత్వ నివారణ సంస్థ ద్వారా కంటి సమస్యలు ఉన్న 5 మంది విద్యార్థులకు అద్దాలను పంపిణీ చేసామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంలింగారెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య,ఎంఎల్‌హెచ్‌పి మహబూబ్‌హుసేన్,ఆరోగ్య కార్యకర్త నర్సమ్మ,ఆశా కార్యకర్తలు పద్మావతి,విజయలక్ష్మి,104 సిబ్బంది హరి,పవన్‌లు పాల్గొన్నారు.




కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలి – టంగుటూరు శీనయ్య



శీనయ్యను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలని టంగుటూరి శీనయ్య తెలిపారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలోని టంగుటూరి శీనయ్య కార్యాలయంను బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులందరూ టంగుటూరు శీనయ్యను కలిసి వారిని సన్మానించారు. ఆర్యవైశ్యులతో అత్యంత సన్నిహిత వ్యాపారాల్లో భాగస్వామ్యం కలిగిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అని తెలిపారు. బి.సి జనార్ధన్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం పడుతున్న కార్యక్రమాలను టంగుటూరి శీనయ్య గుర్తు చేశారు. బి.సి జనార్ధన్ రెడ్డి అడుగుజాడలో నడిచేందుకు శీనయ్య బృందం ముందుంటుందని తెలిపారు. టీడీపీ పార్టీ ఆర్యవైశ్యులను గుర్తించి వాసవీమాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రావన్, నాగరాజు, సాయిరాం, కాసుల జంగంశెట్టి, బింగిమళ్ల సుబ్రమణ్యం, గోపాల్ రెడ్డి, గుండా రవి, గాధంశెట్టి వేణుగోపాల్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే సంజీవయ్య జీవితం అంకితం.. గిత్త

**- సంజీవయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తా**
**- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**




**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశ రాజకీయ చరిత్రలో నీతి నిజాయితీగా పని చేసి నిస్వార్థంగా ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యేతో పాటు అధికారులుపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని, అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని నీతి నిజాయితీగా పని చేసినందు వల్లే ఆయనకు గౌరవం దక్కిందన్నారు. ప్రజలకు వారి సేవలను గుర్తుండిపోయే విధంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2017-2018లో నందికొట్కూరు పర్యటనకు వచ్చిన అప్పటి ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి రాజకీయంగా దామోదరం సంజీవయ్య ఆశీస్సులతోనే పైకి వచ్చామని ఓ సందర్భంగా ఆయన చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంతేకాక దామోదరం సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని ఆయనేతెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎస్ .బేబీ, ఎంఈఓసుభాన్, వ్యవసాయ అధికారి షేక్షావలి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు టిడిపి నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు గుంజుపల్లె భాస్కర్,రెడ్డి జాకీర్ హుస్సేన్, బిజినవేముల సర్పంచ్ రవియాదవ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఇంఛార్జ్ తహశీల్దార్‌గా కర్నూల్ ఆర్డీవో

**రెవెన్యూ అధికారుల పనితీరుపై కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్ సమీక్ష**



అధికారులతో పలు సమస్యలపై సమీక్షిస్తున్న కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్

**వెల్దుర్తి ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ పథకాలు సిబ్బంది పనితీరుపై కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం చేరుకున్న ఆర్డీఓ ఇక్కడ ఉన్న తాసిల్దార్ సెలవులో ఉండడంతో ఇంచార్జ్ తాసిల్దారుగా సాయంత్రం వరకు విధులు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం దగ్గరకు వచ్చిన రైతుల నుండి అర్జీలను స్వీకరించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అర్జీల సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జీవో25,30 లను తీసుకురావడం జరిగిందన్నారు. గత వైసిపి, టిడిపి ప్రభుత్వంలో వేసిన లేఅవుట్ల లో ఇల్లు నిర్మించుకోని లబ్ధిదారుల స్థానంలో నూతనంగా లబ్ధిదారులను గుర్తించి పట్టణ స్థాయిలో రెండు సెంట్లు, గ్రామస్థాయిలో మూడు సెంట్ల స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆక్షేపణ లేని పేదల ఆక్రమణదారుల ఇళ్ల స్థలాలను రెగ్యులరైజేషన్ చేసి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా బీపీఎల్ కానీ కుటుంబాల వారికి రాయితీగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నక్కల తిప్ప దగ్గరిచ్చిన లే అవుట్ లలో ఎవరు గృహాలు నిర్మించుకోకపోవడంతో లబ్ధిదారులందరికీ నోటీసులు ఇచ్చి వాటి స్థానంలో గురుకుల పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖలోని మ్యూటేషన్ మరియు ఇతరత్రా సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా భూ సర్వేలో పైలెట్ గ్రామంగా గోవర్ధనగిరి రెవెన్యూ పరిధిలో దాదాపు ఆరు వేల ఎకరాల భూమిలో చేపడుతున్న భూ రీ సర్వే ఎంతవరకు వచ్చిందన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురుస్వామి రెడ్డి ,మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దు..!

**- జనావాసాల మధ్య ఇవ్వకూడదనే నిబంధన లేదు..**
**- మద్యం దుకాణం నిబంధనల ప్రకారమే ఉంది.**
**- ఎక్సైజ్ సీఐ సీఐ రామాంజనేయులు నాయక్**
**- మద్యం దుకాణం తొలగించాలని కాలనీవాసుల ధర్నా..**






**నందికొట్కూర్ రూరల్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక తాలూకా ఆఫీస్ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దు అంటూ కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు . శుక్రవారం కాలనీవాసులు ర్యాలీగా బయలుదేరి మద్యందుకాణం ఎత్తివేయాలంటూ నినాదాలు చేస్తూ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. కాలనీ ప్రజలకు సిపిఐ పార్టీ నాయకులు రఘురాం మూర్తి మద్దతిస్తూ మద్యం దుకాణం ఎత్తివేయకపోతే ఈనెల 24వ తేదీన శ్రీశైలంకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న సమయంలో స్పందించిన సిఐ రామాంజనేయులు నాయక్ కాలనీ వాసులతో మాట్లాడుతూ దేవాలయము ,ప్రభుత్వ వైద్యశాల , విద్యాలయాలకు 100 మీటర్లు దూరం ఉంటేనే మద్యం దుకాణాలకు అనుమతిస్తామని తెలిపారు. జననివాసాల మధ్య ఇవ్వకూడదనే నిబంధన లేదన్నారు. మద్యం దుకాణం నిబంధన ప్రకారమే ఉందన్నారు. నివాసాల మధ్యనే మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజల మానప్రాణాలకు రక్షణ ఉండదని స్థానిక కాలనీవాసులు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. అయితే కాలనీవాసులు నిత్యము రద్దీగా ఉండే ప్రాంతమని ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఈ రహదారి వెనుక వైపు మసీదు ,పాఠశాల, వాసవి దేవాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ పురవీధుల గుండా ప్రజలు రాకపోకలు నిర్వహిస్తుంటారని ఆ కారణం గా ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుం దని ఆయన దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లారు. తాము నిబంధనల ప్రకారం మద్యం షాపు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చామనిసీఐ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వేణు, విజయకుమార్ తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** నగరంలో యువకులు ఈవ్ టీజింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగరాజరావు హెచ్చరించారు. గత కొన్నిరోజులుగా 2వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ కాలేజీల వద్ద వీధి ప్రధాన కూడళ్ల వద్ద అమ్మాయిలను వేధిస్తున్న 25మందిని ఆయన శుక్రవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలోని లాడ్జి లను తనిఖీ చేసి అను మానితులు ఎవరైనా లాడ్జిలకు వస్తే తమకు సమాచారాన్ని అందించాలని లాడ్జిల యజమానులకు ఆదేశించారు. ఎస్ఐలు సుజన్, మోహన్ కిషోర్ కుమార్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ

# విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

– కంటిచూపు మెరుగుపరుచుకోండి
– నంద్యాల కలెక్టర్


విద్యార్థినులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం క్రాంతినగర్‌లోని ఏపీ మోడల్ స్కూల్‌లో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మాధవీలత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సిసీలియా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్‌లో 3961 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వక్రీభవన లోపాలున్న 44మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు టాబ్‌లు, సెల్‌ఫోన్లు వినియోగించి కంటి చూపుకు దూరమవుతున్నారని ఆటపాటలు చదువుమీద ఏకాగ్రత ఉంచి చూపును సంరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అదేరీతిలో పిన్న వయస్సులోనే చూపు మందగించిన విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం బాధాకరంగా కూడా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19లక్షల 60వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తోందన్నా. దాదాపు 90వేల మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్ట్ సూచించారని ఆ మేరకు ప్రభుత్వం రూ. 2.5కోట్లు ఖర్చుపెట్టి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ తమ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకొనేందుకు విద్యార్థులు ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడకుండా ఏ విటమిన్ గల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, గుడ్లు, పాలు, పండ్లు, చేపలు సేవించాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో కంటి సమస్యలు ఉన్న 44మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కంటి అద్దాలు లేకుండా ఏవిధంగా ఉండగలమో అన్న ఆలోచన ప్రతి విద్యార్థికి రావాలన్నారు. కంటిచూపు మెరుగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైన్స్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని ఆచరించాలన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని పెంపొందించుకుని అన్ని పోటీ పరీక్షల్లో భాగస్వాములు అయితేనే జీవితంలో రాణించగలుగుతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చదువుపట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ హితవు పలికారు.

## జిల్లాలో 30 వేల కుటుంబాలకు వందరోజుల పని కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార అవసరమైన వారందరికి పని కల్పించి 30వేల కుటుంబాలకు వందరోజుల పని కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఉపాధి హామీ పథకం,గ్రామ,వార్డు సచివాలయ కార్యక్రమాలు, స్వచ్ఛతా దివాస్ అంశాలపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు,మున్సిపల్ కమీషనర్లు,ఏపిడీలు,ఎంపిడిఓలు, ఏపిఓలు,డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌లతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడంలో కొంత పురోగతి సాధించారని,అయితే ఈ అంశంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. నేడు మూడవ శనివారం సందర్భంగా జిల్లా అంతటా స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,కర్నూలు ఆర్డీఓ సందీప్,పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్,జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి,డ్వామా పిడి వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు భరోసా..!

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


డిజిటల్ స్కానర్లను పరిశీలిస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యతను ఇస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఫింగర్ ప్రింట్స్‌పై జిల్లా పోలీసులకు అవగాహన కల్పించడంతో పాటు 5 ఫింగర్ ప్రింట్స్ లైవ్ స్కానర్లు,8 మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ పరికరాలను సిఐడిలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి తెప్పించడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికత ఎంతో అవసరమన్నారు. నేర నివారణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా,కచ్చితంగా సేకరించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా రాత్రి వేళల్లో,పగటి వేళల్లో, జాతర్లు,ఉత్సవాల్లో అనుమానిత ప్రాంతాల్లో అనుమానితులను ఆరాతీసి వారిని గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి,ఫింగర్ ప్రింట్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి,పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు సిఐ శ్రీనివాసులు,ఆలూరు సిఐ వెంకట చలపతిలు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు చర్యలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో అంధత్వ నివారణకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా అంధత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. అందులో భాగంగా దృష్టిలోపం కల విద్యార్థినీ, విద్యార్థులకు కంటి వైద్యులు కృష్ణమోహన్‌రెడ్డి, మాయలూరు పీహెచ్‌సీ డాక్టర్ రాబర్ట్ కెనెడీ, ప్రిన్సిపల్ ఉమాదేవి ఆధ్వర్యంలో 45 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు దృష్టిలోపం ఏర్పడకుండా ఉండాలంటే చదువుకునే పుస్తకంలను 20 నుంచి 30 సెంటీమీటర్ల వ్యత్యాసంలో మాత్రమే మంచి వెలుతురులో చదువుకోవాలని, విద్యార్థులు యాండ్రాయిండ్ సెల్‌ఫోన్లు, లాడ్జెస్ట్ ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువ సేపు చూడరాదని, పోషక విలువలు కలిగిన ఆకుపచ్చని కూరగాయలను ఆహారంలో తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌వో లక్ష్మి, సూపర్‌వైజర్ మునిస్వామి, ఎంఎల్‌హెచ్‌పీ సుధారాణి, ఆరోగ్య కార్యకర్తలు కృష్ణ, మైమూన్, ఆశా వర్కర్లు చెన్నమ్మ, రామసుబ్బమ్మ, లత, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి

## చంద్రబాబు చట్టం తన పని తాను చేసుకునే స్వేచ్ఛను ఇచ్చారు..!


మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగన్ స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవస్థలను నిర్వీర్యం చేసే వ్యక్తి కాదని,వ్యవస్థలకు పూర్తి స్థాయి స్వేచ్ఛనిస్తారని,చట్టం తన పని తాను చేసుకునేందుకు అవకాశం ఇచ్చారని తప్పు చేస్తే సొంత పార్టీ వారినైనా ఉపేక్షించబోమని నాయకులు,కార్యకర్తలకు కూడా హెచ్చరిక చేశారని తెదేపా ప్రధాన కార్యదర్శి,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. మొన్న వైసిపికి చెందిన ఒక దుర్మార్గుడైన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయడాన్ని గంట,అరగంట అంటూ మహిళలను వేధించిన అంబోతు అంబటి రాంబాబు చంద్రబాబుని కక్ష్యసాధింపులకు పూనుకున్నారనడాన్ని సోమిశెట్టి తీవ్రంగా ఖండించారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ దొంగలింపు

### హైవే పోలీసుల అప్రమత్తతతో దొంగలు పరార్


హుండీని ఎత్తుకెళ్తున్న దొంగలు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 44వ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మదార్ పురం గ్రామం లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి గుడి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశిం చారు. బీరువా ఆల్మరాలు విలువైన వస్తువుల కోసం వెతి కారు. గుడి లోపల ఉన్న హుండీ తాళాలను పగుల గొట్టే ప్రయత్నం చేయడంతో హుండీ ఎంతకు తెరుచుకోకపోవడంతో విఫలమై హుండీని బయటకు తీసుకువెళ్లి వారు తెచ్చుకున్న బైకుపై హుండీని కర్నూలు వైపు దూరంగా తీసుకు వెళుతుండగా పహారాలో ఉన్న హైవే పోలీస్ల కంట పడ్డారు. హైవే కానిస్టేబుల్ శేఖరు సిబ్బంది కలసి జీపులో దొంగల వెంట పడ్డారు. దీంతో దొంగలు బైకును హుండీని బొమ్మిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో వదిలి పరారైనట్లు తెలుసుకున్న ఎస్సై అశోక్ సిబ్బంది తో కలసి దొంగల కోసం గాలించారు. అక్కడే వదిలి వెళ్ళిన బైకును హుండీని స్వాధీనం చేసుకున్నారు. హుండీలో ఉన్న కానుకలు భద్రంగా ఉన్నట్లు ఆలయ నిర్వాకుల ఫిర్యాదు అందుకొని సీసీ పుట్టేజి ద్వారా వివరాలను సేకరించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## మహానంది క్షేత్రంలో శ్రీనిధి ఎండీ పూజలు


క్షేత్రంలో శ్రీనిధి ఎండీకి స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో రాష్ట్ర శ్రీనిధి ఎండీ హరిప్రసాద్ పూజలు నిర్వహించారు. శుక్రవారం స్వామివారి దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస ప్రసాద్ స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివా ర్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు నాగేశ్వరశర్మ ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. వీరి వెంట ఏజీఎం ఉమామహేశ్వరరావు, నాగ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర నెట్ బాల్‌కు జిల్లా క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలకు కర్నూలు జిల్లా ఆర్ కొంతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సావిత్రి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు యేసురాజు,మహేష్‌లు కర్నూలు జిల్లా జూనియర్ నెట్ బాల్ బాలుర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు 15,16వ తేదల్లో రావులపాలెంలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడల పట్ల విద్యార్థులను ఎంకరేజ్ చేస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్‌ను అభినందించారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్:** బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ ప్రసాద్ శర్మ కి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఉన్నతాధికారులు పదోన్నతి ఉత్తర్వులను అంద జేశారు. కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పై ఆయన బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన కిరణ్ ప్రసాద్ శర్మను ఎంపీపీ దే రెడ్డి చిన్న సంజీ వరెడ్డి, ఎంపీడీవో దస్తగిరి, పరిపాలన అధికారి శ్యామల, ఈఓఆర్డి రామ క్రిష్ణవేణి,సిబ్బంది చంద్రమౌళీశ్వర రెడ్డి, ఫణీంద్ర అభినందనలు తెలిపారు.